# అంజన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా

# మన ప్రాంతానికి తాగునీరు

- మద్దిమడుగు అంజన్న స్వామి సన్నిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల ప్రత్యేక పూజలు
- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే మన ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు..
- గానుగపెంటలో గజమాలతో ఘన స్వాగతం పలికిన గులాబీ కుటుంబ సభ్యులు





ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి
(నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 19:

మద్దిమడుగు అంజన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా మన ప్రాంతానికి సాగునీరు రావడం ఖాయమని బీఆర్ఎస్ తాజా మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం మండలం మద్దిమడుగులో శ్రీ పబ్బతి అంజనేయ స్వామి ఆలయంలో గువ్వల బాలరాజు స్వామి వారి ఆశీస్సులు పొంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుండి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా మద్దిమడుగు, గానుగపెంట, ఇప్పలపల్లి, మారడుగు, బాపన్ పాడు, ఉడిమిళ్ళ, పెట్రోల్ చేన్ గ్రామాలలో ప్రచారం విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాజా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ హాయంలో అభివృద్ది చేయకుండా అందిన కాడికి దోచుకుని వారు ఆస్తులను పెంచుకొని రాజ భోగాలు అనుభవిస్తున్నారన్నారు. ఈ ప్రాంత వాసులకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాంతం అభివృద్ధి కి నోచుకోలేదనీ, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని పేర్కొన్నారు. పదేళ్ల పాలనల తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. మన అందరి మంచి కోరే సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా గానుగపెంటలో ప్రచారానికి వెళ్లిన సందర్భంగా పార్టీ కుటుంబ సభ్యులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముడావత్ రాంబాబు నాయక్, ఎంపీపీ భీక్యనాయక్, వైస్ ఎంపీపీ వరుణ్ కుమార్, జిల్లా నాయకులు పేర్మల చెన్నకేశవులు, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర నర్సింహ, మద్దిమడుగు ఆలయ కమిటీ డైరెక్టర్ అంజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, ఇప్పల పల్లీ సర్పంచ్ వాజుభాయి తార్యనాయక్, నాయకులు అశోక్ రెడ్డి, శ్రీను, గోలి శ్రీను, బాలునాయక్, రిషినాయక్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.





